

చందమామ
పిల్లల మాసపత్రిక
OCT. '47





Photographed by Marcus Bartley

సరసం



# సంచారి

తెలుగు వారపత్రిక

ఆంధ్రదేశానికి సంబంధించిన సమగ్రవార్తలను వారం వారం ప్రకటించి తద్వారా ఆంధ్రజాతిని ఐక్యపరిచే ఆశయంతో సంచారి అక్టోబరులో వెలువడుతుంది. వేడివేడి వార్తలను మాకు అందించి ఆంధ్రసోదరులు మా ఉద్యమానికి సహకారం ఇవ్వాలని మా ప్రార్థన.

ఆఫీసు:

37, ఆచారప్పన్ వీధి — జి. టి. మద్రాసు



స్త్రీకి సంతానం సహజమైన కోరిక



# లోధ్ర

దానిని సఫలత నొందిస్తుంది.

లోధ్ర అంతటా దొరుకును

కేసరికుటీరం లిమిటెడ్

మదరాసు





# WE WANT STAR OF INDIA PENCILS!

*For Work On The 1st*

AVAILABLE FROM ALL DEALERS

MADRAS PENCIL FACTORY—MADRAS

మదరాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ :: మదరాస్

## చదువుకోండి


| | | | |
|---|---|---|---|
| లోగి - తంత్రాలకత్తి .... | 6 | పక్కిలావ .... | 33 |
| చందమామ ఆత్మకథ .... | 7 | తెనాలి రామలింగం .... | 38 |
| అయోధ్యావైభవ-విగ్రహాలయాలవ్వ | 10 | లోకపీడకుడుగారు .... | 42 |
| బంగరాముడు .... | 13 | రామచిలుక .... | 46 |
| వెయ్యేం ఆరున్న .... | 17 | కుంచేలయుక్తి .... | 48 |
| కాకమ్మకుక్క కథ .... | 21 | బోంపాటలు .... | 52 |
| గుగ్గిళ్ల పాటలు .... | 24 | ఆరాత్రి (పోటీవ్యాసం) | 54 |
| తంత్రీ కొడుకులు .... | 29 | చందమామ పజిల్ .... | 56 |


ఇంకా, ఇంకా, ఎన్నో!

---


సాలు చందా 5-0-0 **చందమామ** విడిప్రతి 0-6-0

పిల్లల మాసపత్రిక


చందమామలో పిల్లల రచనలు, పిల్లల ఫోటోలు ప్రకటిస్తాము. పక్కన ఫోటోలు కార్డు సైజులో తీయించి 0-0-8 టిక్కెట్టో పంపాలి. ఫోటో ప్రకటిస్తే ఉంచుకుంటాము. లేకపోతే తిప్పిపంపుతాము. అచ్చు పడని రచనలు తిరిగి కావాలంటే కవరుమీద తమ అడ్రసు రాసుకుని టిక్కెట్టు అంటించి, వ్యాసంతోపాటే మాకు పంపాలి. లేకపోతే మేము తిప్పి పంపలేము. ఉత్తర ప్రత్యుత్తరాలు పెంచి లాభముండదు. ఈ విషయాలు ముఖ్యంగా గమనించి మాకు సహాయపడమని మా ప్రార్థన.


ఆఫీసు :

87, ఆచారప్పన్ వీధి : మద్రాసు 1






పిల్లల మాసపత్రిక

సంపుటి 1 | 2 అక్టోబరు 1947 | సంచిక 4




# బాలకుల దీవెనలు బ్రహ్మ దీవెనలు!

**పాపలూ!**

అక్టోబరు రెండు గాంధి తాతయ్య పుట్టినరోజు. ఆనాడు మనదేశమంతటా ఉత్సవాలు జరుపుకుంటారు. గాంధి మహాత్ముడు చిరంజీవికావాలని అందరూ కోరుకొంటారు. కాని అవి పెద్దల కోరికలు, ప్రార్థనలు. పిల్లల దీవెనలు కావు. గాంధి తాతయ్యకు నూట ఇరవై అయిదు ఏళ్లు బ్రతకాలనివుంది. మీ బాలకులంతా కలిసి ఏకగ్రీవంగా గాంధి తాతయ్యను దీవించండి. ఆయన నూట పాతిక ఏళ్లు బ్రతుకుతారు. వారికోరికా నెరవేరుతుంది, మనదేశానికీ మేలు చేకూరుతుంది.

చందమామ

# భోగి - ఉండ్రాళ్లతద్దె

శ్రీ భానుమతీదేవి

భోగిపండుగనేడు ముత్యాలతల్లి
వేగమే గోరింట పెట్టుకోవమ్మ
చిన్నారి చేతిలో శ్రీకారమిడుదు
పాదాలగోరింట పారాణిపెడుదు
చిట్టిముట్టాడితే శ్రీకారమిడను
బాపురమ్మంటేను పారాణియిడను
పసితల్లి అరచేయి పగడాలరేకు
చిటితల్లి పాదాలు చెంగల్వపూలు
అదరిపడకండమ్మ అదరిపడకండి
అంతలోనేపండు అమ్మాయిచేయి



★

ఉండ్రాల తద్దాయె, యివ్వాళమనకు
ఊగవే ఉయ్యాల మాయమ్మనీవు;
ఉయ్యాలలోనీవు వూగకుంటేను
ముసలిమొగుడబ్బునే ముసిపములతల్లి
తద్దెపండుగనేడు ప్రొద్దెక్కెనమ్మా
నిద్దురలేవిరా నాముద్దుతల్లి!



# నా ఆత్మ కథ

చందమామ

"జయహో జయాభవ! దిగ్విజయీ భవ!" అంటూ మీరంతా రంగురంగుల విల్లంబులు పట్టుకొని దసరా పండుగకు బయలుదేరుతారు. మీలో ప్రతివారు కొత్తదుస్తులు తొడుక్కుంటారు. ఎన్నడూ బడికి వెళ్లనివాళ్లకూడా ఆ పండుగకైనా తప్పకుండా బడికి వెళ్తారు. ఎంత మొద్దబ్బాయికైనా "ధర సింహాసనమై" అన్న పద్యం వస్తుంది. లేదా, "అయ్యవారికిచాలు అయిదు వరహాలు, పిల్లవాండ్రకు చాలు పప్పు బెల్లాలు," అన్న రెండు చరణాలైనా పట్టుబడుతాయి.

దసరా పండుగ వస్తున్నది అనగానే మీలో చాలమంది కోలాటపు కర్రలు, విల్లంబులు, కోతులు సంపాదించటానికి ఇంట్లో ఎంతైనా గోల చేస్తారు. గులాముతోపేనే తుంగగడ్డం కొరకోసం మీరు ఎన్ని తంటాలైనా పడుతుంటారు.

"మామయ్యా, యివి ఎప్పటి సంగతులు?" అని బస్తీ కుర్రవాళ్లు నన్ను వెక్కిరించవచ్చును. వాళ్ళకు నేను చెప్ప గలిగింది ఒక్కటే. పల్లెటూళ్లలోని వీధుల్లోకి ఒకసారి వెళ్లి చూడమంటాను. ఈ రోజులకుకూడా కోలాటాలు కనిపిస్తాయి. పిల్లల దిగ్విజయ నాదాలతో వీధులు దద్దరిల్లుతుంటాయి. ఇంత కోలాహలం ఎందుకు జరుగుతున్నదో, మనవాళ్ళు దసరా పండగ ఎందుకు చేస్తున్నారో మీకు తెలుసునా?

మహర్నవమినాటికి వానలు వెనుక

ఒక్కపోతాయి. శరదృతువు ప్రారంభ మౌతుంది. ఆకాశంలో నీలమేఘాలు కనిపించవు. దూదిపింజలులాగా తెల్ల మబ్బులు అక్కడక్కడ ఉంటాయి. రాత్రింతలు వెన్నెల అప్పుడేపిండిన ఆవుపాలలాగా ప్రసరిస్తూ ఉంటుంది. బురదఉండదు. చేలు పైరుపచ్చతో నిండి కళకళలాడుతుంటాయి.

పరరాజ్యంమీదికి దండెత్తటానికి ఇదే మంచి అదను. సైన్యాలతో తరలి పోవటానికి వానలు వాగుల్ని అడ్డురావు. నదులు ఏళ్ళు సన్నగిల్లి ఉంటాయి. అందువల్ల తేలికగా దాటిపోవచ్చును. సేనకు కావలసిన ఆహారపదార్థాలు తేలి కగా లభిస్తాయి. రెండు మూడు నెలల పాటు యుద్ధాలుచేసి జయించేనాటికి చేలు విరగపండి ఉంటాయి. శత్రువుల ధన ధాన్యాలు అప్పుడు తేలికగా దోచి తెచ్చుకోవచ్చును. ఈ వీలును చూచు కొనే పూర్వంరాజులు విజయదశమినాడు దిగ్విజయ యాత్రకు బయలుదేరేవాళ్ళు. పూర్వం శ్రీరామచంద్రుడు రావణుని మీదికి ఈ ముహూర్తానే దండెత్తి వెళ్ళారు. విరటుని గోవులు కాచేవి



కౌరవులమీదికి అర్జునుడు ఈ దశమి నాడే బయలుదేరి దారిలో జమ్మిచెట్టు మీద దాచిన గాండీవం పుచ్చుకొన్నాడు. అందుకనే మనం విజయదశమినాడు శమీ (జమ్మి) పూజ ఆయుధపూజ జరుపుతాము.

ప్రజలలో ధైర్యసాహసాలను పెంపొం దించటానికి, మనపెద్దలు మహార్నవమి ఉత్సవాలు జరుపుతున్నారు. ఈ సంప్ర దాయం మన దేశమంతటా ఉంది. ఈ సంగతి మీరు మరచిపోకండి. మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ రోజుల్లో ఎవ్వరితోను యుద్ధంచేయవలసినమాట నిజం. మనకు మనమే రాజులం. మనకు మనమే ప్రజలమన్నమాట నిజం. అయినా యీ సంప్రదాయాన్ని మరచి పోగూడదు. అసత్యం అధర్మంతో పోరాటం మనకుఉండనే ఉంది. ఇవి ఎప్పటికప్పుడు కొత్త కొత్త అవతారా లెత్తి మనమీద దండయాత్ర చేస్తుం టాయి. అందువల్ల మనం సిద్ధంగా ఉండాలి. మన ధైర్య సాహసాలు పెంపొందాలి. ఇది జ్ఞాపకం ఉండటానికి విజయదశమి జరపండి.



# జయీభవ జయీభవ - దిగ్విజయీభవ

ఓభారతీయుడా ఓయాంధ్రవీర !
మనజాతి యుగచాల్లు మరువబోకోయి
మనవారి శౌర్యమ్ము మరచిపోకోయి!
వర్తకమ్మునకని పాశ్చాత్యులిటకు
విచ్చేసి కోటలు పెట్టించినారు
అదిచూచి మనవార లవిలించియుండగ
ఆత్మరక్షణకంచు అచ్చికాలాడి
నమ్మించి వంచించి వారయా దొరలు
సేనల నిలిపినా రేరంగటిని
క్రమముగా దేశమ్ము కాజేసినారు.
అధికార మారీతి అబ్బినయంత
జాతీయవ్యక్తుల నణచుచినారు
రాణివాసములోని రత్నాలుమణులు
బంగారములోని వైకినాగములు
సీమకులంపిరి స్త్రీమర్యాదలు
మరమాలు బట్టలు మనదేశమందు
సృష్టించినారయా కోట్లలుగను
మనవారి సరకులు మనదేశమందె
అమ్ముడుపోకుండ అరికట్టినారు
కష్టవర్ణాలు నేయు సాలెలవీరి
వేళ్ళ్రవేళ్ళు మనవారు ఖండించినారు
జాతీయపద్యులు చెప్పు పండితుల్నిటిని
మానిసేయించిరి మాటాలతోడ
అదంష్ట్రలధనమ్ము లయహరించిరిగ
సేద్యంపుపాలనలు చెడిపోయెనైతే

మొరపెట్టుకొన్నను మనముట్టుకైన
మండిన కంపైన ప్రజకంటకుండ
చేర్పించినారయా సీమకు దొరలు
ఇట్టి తంత్రాలతో ఈదేశ మెల్ల
అల్లకల్లోలమై అగ్నిపాలౌను
నేటు దేవతి ముంగి కష్టాల్లోకట్టి
ఆమూలనుంచియా ఈమూలదాక
తైలకల్పాలయ్యు కాలపిల్లినది
అజ్ఞాన రాక్షసి ఆవహించినది
ఏమూలచూచినా ఏమ్పాట్లయ్యె
అదిచూచి మనవార లల్లాడినారు
మనమనోగాలు ఎంతో క్రుంగిపోయాయి
ఎటువంటిదేశాని కెటువంటిగతులు !
ఎటువంటి జాతికి ఎట్టియిక్కట్లు !
ఎటువంటి సంస్కృతి కెట్టియిక్కట్లు
అనుచు లోలోపలే అంగలార్చారు
పారతంత్ర్యమువల్ల ప్రథమపౌచర్చ
దొరలనండగ పారద్రోలకపోన్న
ఈగతిపోవమ్మ ఈగత లేదు
మనజాతి తీరను మహ్యాధిశేమ
ఒకటిలోకాల రెత్తరుమనంచాక
ముమ్మాట మాత్యులు పాలయుమంచాక
అంబట్టిన కృపాణిగా బిగపోము
భారతమాత నీ పాదమ్ములాన
అని ప్రతిజ్ఞలుచేసి ఆరా మూర్తిరమ్మ

వెంటనైన యోధులు కదలి ఆంగ్లేయు
సేనల నెదిరించి పోరాడినారు
పోరాట మారీతి ఘోరమ్ముగాను
సాగించుచున్నంత శౌర్యమ్ముగల్ల
వీరునేడమనకంచు చెల్లాదొరలు
సార్థంబుకోరిన సంస్థానపతులు
దేశగౌరవమైన తలకొక్కరుండ
స్వాతంత్ర్య భాగ్యమ్ము సమయుమంచవర
యుద్ధమ్ము నవిసి ఓకులతోగలిసి
దానితో మనవారి తంత్రాలు పెరిగె
జాతీయ యోధుల సన్నాహమంగ
పనులతో దేశమ్ము స్వాధీనమయ్యె
నాటి స్వాతంత్ర్య రణమ్ములోగూడ
ఎందరమ్నాలు ఇంటలోనికాకో
చెప్పలేని చరిత్ర చిన్నపోయినది.
ఆపైని యుగచాల్లు అన్నన్ని కావు
దాస్యమ్ము దేవత తాండవాలాడె
ఏమానిభింపా రోమమునపుట్టె.
ఇదిచూచి మనవార లికపైన లేచ
కాంగ్రెస్సు పేరుతో ఘనమైనసంస్థ
స్థాపించినారయా జాతినేర్పి
స్వాతంత్ర్యమని ప్రజ పలవరింతైనా
ఈదేశమంతా మారుపేయున్నారు
మారుయింటి పెత్తనము మాకొద్దన్నారు
తప్పకపై పన్నుంగ తీర్పు మన్నారు
కాంగ్రెస్సు పక్షాలు గాంధీగారు పట్టె
విజయని పోల్కిగా విశ్వమ్ము తా
పూరించె శంఖమ్ము బాపూ బాపూను

దానితో ఉత్సాహం గర్వమ్ము పెరిగి
తండోపతండాలు తరలిరిజనులు
సింహగర్జనలంత చెలరేగిపోయె
స్వాతంత్ర్య కాంక్షతో కత్తించుటులు
జాతీయులతోడ సైన్యమ్మునిండె
దేశాభిమానమ్ము తెప్పరై లేచె
ఆవిచ్ఛిన్నమగు నాటి ఆధ్యాయమ్ము ప్రాంగి
ఆంగ్లేయుపాలకు ఆట్లింటుగాను
అక్రమ్ము సేయాల కష్టాలాడించినారు
ఊరకే గొంతున నులిపినారు
బహువృగా శిక్షలు వేస్తించినారు
కలవారి ఆస్తులు కాలర్పుకున్నారు
అన్నివేశవములు ఆమాత్ర మైన
జాతీయభావమ్ము నశింపకయ్యె.
అహింసలు బోధించు నవ్వులియుండు
గాంధీమహాత్ముండు కల్పరుంచవర
జాతీయవాదులు సమమార్చినార
న్యాయశత్యమునైనా దటిపించినారు
తొంతరమ్ముగా పోరుసాగించినారు
ఆ అహింసావీధి కథలదేశములు
ఫలించెను తూచెరా తలయారి ఇంపా
జాతీయ యోధుల శౌర్యంబులోడి
కంధిమున్నారు విదేశీప్రభులు
సాగెరా యందల స్వాతంత్ర్యరథము
ఎగరెరా మనజెండ ఎల్లెడలకోట
కనులారా చూడుమా కనుగొమ్ము
శేకలు కొట్టరా జేయ
ఎలుగెత్తి పాడరా

## నవ్వు

పక్కున సూర్యుడు నవ్వారంటే
పట్టపగలు ఈ లోకమంతా,
పక్కున చంద్రుడు నవ్వారంటే
చల్లని వెన్నెల జగమంతా,
పక్కున పాపడు నవ్వారంటే
పరమానందం నీకూ నాకూ,
అవునా కాదా అలివేణీ।

పి. వాణి, విజయవాడ.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | భా | ర | తీ | యు | డు | ■ |
| సు | ■ | పే | ర | కై | ■ | ము |
| ధ | ర | ■ | ము | ■ | అ | త |
| వా | స | న | ■ | [illegible] | లు | క |
| ర | ము | ■ | ఘ | ■ | ర | త |
| ము | ■ | బా | లి | కే | ■ | ము |
| ■ | సూ | రం | యు | ప్ప | ది | ■ |

## ఉండాలోయ్ ఉండాలి

కె. వరలక్ష్మమ్మ

పిల్లలకు పలక
తాతకు పిలక
మంచానికి నులక
ఉండాలోయ్ ఉండాలి!

రైతుకు దొడ్డు
బిడ్డలకు ముద్దు
కొంటెకు గుద్దు
ఉండాలోయ్ ఉండాలి!

వేషానికి ఎగ్గు
బిడ్డలకు ఉగ్గు
స్త్రీలకు సిగ్గు
ఉండాలోయ్ ఉండాలి!

మేడకు మెట్లు
ఏరకు చెట్లు
పొలముకు గట్లు
ఉండాలోయ్ ఉండాలి!

కాఫీకి కప్పు
కాలికి చెప్పు
కూరకు ఉప్పు
ఉండాలోయ్ ఉండాలి!



శృంగారం మేష్టారు క్లాసునంతా బెంచీ ఎక్కించినరోజునుంచీ కొందరు రౌడీ పిల్లకాయలు రోజూ ఎక్కడినుండో నల్లుల్ని తెచ్చి మేష్టారి బల్లమీదనో కుర్చీమీదనో వేస్తూ ఉండేవారు. నేను మాత్రం వీళ్ళతో ఎప్పుడూ కలవలేదు. వాళ్ళంతా రెండోక్లాసుకు పూర్వవిద్యార్థులు, పాతకాపులు.

ఒరోజు మేష్టారి మెడపట్టీమీద పోతంత నల్లి పాకుతూ కనిపించింది. దాన్ని పట్టుకుని తీసేద్దామని నేను చప్పున వెళ్ళాను. అది బాగా నెత్తురు పోసుకుని తెగబలిసి ఉంది. నేను పట్టుకోగానే ఆనల్లిపోతు బుడగవిచ్చినట్లు విచ్చింది. దాని నెత్తురు మేష్టారి తెల్లని మెడపట్టీమీద ఎర్రగా చిమ్మింది. "మేష్టారూ, మీమెడపట్టీమీద నెత్తురండీ, సార్," అని ఒక కుర్రాడు కేక పెట్టాడు. మేష్టారు వెంటనే జేబులో నుంచి చిన్న అద్దంతీసి చూసుకున్నారు. అప్పుడప్పుడూ అద్దంలో తన అందచందాలు చూసుకోవటం మా మేష్టారికి అలవాటు. అద్దంలో ఆయనకు నెత్తురు మరక కనిపించింది. వెంటనే బెత్తంతో మేష్టారు నావీపుమీద తాషామర్ఫా వాయించారు.

"నన్నెందుకండీ కొడతారు? నేను నల్లిని తీయబోయాను గాని మీకొక్కా పాడుచెయ్యాలని నా ఉద్దేశంకాదు," అని మొరపెట్టా.

నోరు తెరిచినందుకు మరో రెండు దెబ్బలు కొసరువడ్డించి మేష్టారు నన్ను క్లాసులోనుంచి బయటికి పంపించారు. నేను నేరుగా హెడ్డుమేష్టారి దగ్గిరికి వెళ్ళా. జరిగిందంతా ఆయనతో చెప్పా. అంతా విని ఆయన నన్ను క్లాసుకు

తిరిగి వెళ్ళమన్నారు. ఈలోపుగా ప్యూనువచ్చి హెడ్డుమేష్టారు రమ్మంటున్నారని మా శృంగారం మేష్టారితో చెప్పారు. ఆయన హెడ్డుమేష్టరు దగ్గర వెళ్ళి వచ్చినతర్వాత తిరిగి నన్నాయన బయటికి వెళ్ళమనలా.

ఇది జరిగినప్పటినుంచీ నాకు క్లాసులో సున్నా మార్కులే. ఎంత కష్టపడి చదివినా, ఎంత కష్టపడి లెక్కలు చేసినా క్లాసులో సున్నాలు తప్పలేదు. మిగతా పిల్లలకి లెక్కల్లో పదికిపదీ, ఎనిమిదీ, తొమ్మిదీ మార్కులొచ్చేవి. నాకు మటుకు సున్నాలే. లెక్కలు వాళ్ళు చేసినట్టే నేను చేసేవాణ్ణి, కాని మార్కులు మాత్రం వచ్చేవి కావు. క్వార్టర్లీ పరీక్షలోనూ, అర్ధసంవత్సరం పరీక్షలోనూ కూడా నేను తప్పాను. ఈ రెండోక్లాసు ఎట్లా పాసవుతానురా భగవంతుడా అని నాకు దిగులుగా ఉండేది.

* * *

జమీందారుగారబ్బాయి కిష్టడికి శృంగారం మేష్టారు ప్రయివేటు చెప్పేవారు. మూడోక్లాసుతో మూడు దండయాత్రలుచేసి కిష్టుడు నాలుగోక్లాసులోకి వచ్చాడు.

వెనక కిష్టుడు నన్ను కాఫీహోటల్లో కూచోపెట్టిన సంగతి మీకు చెప్పానుగా. వాణ్ణి చూసినప్పుడల్లా నా కావిషయం జ్ఞాపకంవచ్చి చాలా సిగ్గుగా ఉండేది. ఎట్లాగైనా కిష్టిగాడికి కాస్తచెప్తేగాని నాకీ అవమానం పోదనిపించేది. గోపిగారు బడి వదిలిపోయినతరవాత కూడా కిష్టిగాడు నన్ను చూసినప్పుడల్లా "గోపిగారి గుర్రం!" అంటూండేవాడు.

నవరాత్రులొచ్చాయి. విజయదశమినాడు పిల్లలచేత నాటకం ఆడించటానికి కిష్టుడు ప్రయత్నాలు ప్రారంభించాడు. నాటకానికి, నాటకం అయినాక టీపార్టీకి ఖర్చవుతుంది. అందుచేత రెండోక్లాసు, మూడోక్లాసు, నాలుగోక్లాసు పిల్లకాయలు తలకు బేడ చొప్పున చందా వేయాలన్నారు. చందాఇవ్వనివాళ్ళకి పార్టీలేదు.

కిష్టుడు నన్ను పిలిచి, "ఒరే, విజయదశమి విందుకి కారప్పూసవగైరా అవీ చెయ్యాలి. నీకు చెయ్యటం చాతవునా?" అని అడిగాడు. మా అమ్మా నాన్నా పేదవాళ్ళుగనక నేను వంటవాడినని కిష్టుడి అభిప్రాయం కాబోలు.

నేను తడుముకోకుండా, "ఓ, నాకు ఫస్టుగా చాతవును. ఇంకా చాలా రకాల వంటలు చేస్తా. డబ్బు నాకిచ్చెయ్యి," అన్నా. వాడు నాకు డబ్బిచ్చాడు. శృంగారం మేష్టారింటో వంటపాత్రలూ అవీ తీసుకోమన్నాడు.

నేను శృంగారం మేష్టారింటికి వెళ్ళి కిష్టడిచ్చినడబ్బు ఆయనతల్లికి ఇచ్చేశా. మేష్టారితో, "మేష్టారూ, విజయదశమినాడు మీరు ప్రెసిడెంటుగా ఉండి సహాయం చెయ్యాలని కిష్టుడు చెప్పమన్నాడు," అని చెప్పా.

నేనే పిండివంటలు చేస్తున్నాననుకున్నాడు కిష్టుడు. వాడితో నేను అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయని చెప్పా.

నాటకం రోజున తానే ప్రెసిడెంటు అనుకుని శృంగారం మేష్టారు చిన్న జమీందారల్లే వేషంవేసుకుని వచ్చారు. కాని, పాపం, ప్రెసిడెంటు ఆయనకాదు హెడ్డుమేష్టారు.

నాటకం అయిపోయిన తరవాత కిష్టి గాడు లేచినిలబడి, "స్నేహితులారా, ఇప్పుడొక చిన్న అల్పాహారవిందు కూడా ఉంది. దయచేసి ఎవరూ వెళ్ళిపోవద్దు," అని కోరాడు. పిల్లలంతా విందుకోసం కూచున్నారు.

పక్కగదిలో చాలాగిన్నెలు తెచ్చి పెట్టా. అన్నిటిమీదా మూతలున్నాయి. కిష్టిగాడు ఆగదిలోకివచ్చి ఒక గిన్నెమీద మూతతీసి చూశాడు. పాపం, గిన్నెలో ఏమీలేదు. ఇంకో గిన్నెమీద మూతతీసి చూశాడు. అందులోనూ ఏమీలేదు. ఏగిన్నెలోనూ ఏమీలేదు. అన్నిగిన్నెలూ ఖాళీ.

"ఏమిటిది?" అని కిష్టిగాడు నన్నురిమాడు.

"నాకుమాత్రం ఏం తెలుసు? నాకు వంట చాతకాదు. అందుకని నువ్విచ్చిన

